
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 236 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.23.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# రైతు భరోసా నిధులు విడుదల



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను ఆయన విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేశారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా.. రైతుల విషయంలో వెనుకంజ వేయడం లేదన్నారు.

“వరికి బోనస్ ఇస్తున్నాం. వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించేవారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఆ జిల్లాలో పంటల సాగు తగ్గింది. కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోంది. పంటమార్పిడి ద్వారా మాత్రమే.. వ్యవసాయం లాభసాటి అవుతుంది. సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా.. ఒక్కో పంటకు ప్రసిద్ధి. రాష్ట్రంలో సారవంతమైన భూములున్నాయి.. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్షచూపే సీఎంను కాదు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. ఇక్కడి నుంచి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తా. గత పాలకులు విపక్షనేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చాను. వివక్ష చూపే వ్యక్తినయితే.. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. కాంగ్రెస్ ప్రజలు బీఆర్ఎస్‌కు రెండుసార్లు అధికారం మీకు ఇచ్చారు.. మాకు రెండు సార్లు ఇస్తారు.” అని రేవంత్ అన్నారు.

## కేసీఆర్ కు దూరదృష్టి లేక అప్పులపాలు చేశారు : టీపీసీసీ చీఫ్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర అభివృద్ధిపై దూరదృష్టి, విజన్ లేక ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేశారని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోటల్ వివేరాలో

డిసిసి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అప్పుల వల్ల నేటికీ రూ.6500 కోట్ల వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. 10 ఏళ్లు పరిపాలించి రూ.8 లక్షల కోట్ల అప్పుడు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తోశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయన్నారు.

భారతదేశ నిర్మాణంలో రాహుల్ గాంధీ కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ నిర్మాణంలో బిజెపి నాయకుల కుటుంబ సభ్యుల పాత్ర ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కొద్దో గొప్పో సావర్కర్ గురించి చెప్పుకుంటే బ్రిటిష్ వారి కాళ్ళ వద్ద మోకరిల్లిన సంఘటనలు మాత్రమే ఉన్నాయన్నారు.

## ఈనెల 25న కాంగ్రెస్ కు రాజీనామా చేస్తా: జీవన్ రెడ్డి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ:అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో పార్టీలో కొనసాగలేనని జగిత్యాల కార్యకర్తలకు సీనియర్ నేత టి. జీవన్‌రెడ్డి లేఖ రాశారు. ఈ నెల 25న కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తానని అందులో రాసుకొచ్చారు. గత 20 నెలలుగా పార్టీలో మానసిక క్షోభకు గురవుతున్నానని తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, అందరి సలహాలు, సూచనలతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని లేఖలో వెల్లడించారు. ‘నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి’ అని కార్యకర్తలను కోరారు.

## తాగునీటి సమస్యలు రానివ్వొద్దు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. తాగునీటి సమస్యపై టోల్ ఫ్రీ నెంబర్ 1916ను సంప్రదించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరా, నీటి నాణ్యత, ఓవర్ హెడ్ ట్యాంకుల క్లోరినేషన్, ట్యాంకుల శుభ్రత, పైపులైన్ లీకేజీలు, పంపుల పనితీరు, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు, టోల్ ఫ్రీ నెంబర్ 1916పై అవగాహన తదితర 16 కీలక అంశాలపై మిషన్ భగీరథ అధికారులు వివరాలు సేకరించారు.దానిపై మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్పంచులతోనూ నేరుగా మాట్లాడారు. అభిప్రాయ సేకరణలో అధిక శాతం సర్పంచులు తాగునీటి సరఫరాపై సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకుగానూ 12,457 మంది సర్పంచుల నుంచి అభిప్రాయాలు సేకరించామని మంత్రికి అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ కు నామరూపాల్లేకుండా చేస్తాం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని.. రాష్ట్రంలో ఆ పార్టీ బరితెగించిందని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసిందదేమీ లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అయినప్పటికీ బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. ఏటా బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ అన్నారని.. ఇప్పటివరకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆరోపించారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేరుస్తామని చెప్పారని.. ఇప్పటివరకు ఏమైందో తెలియదన్నారు. బీసీలకు ఆత్మ గౌరవ భవనాలకు రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలు కేసీఆర్ కేటాయించారని తెలిపారు.

ఈ ప్రభుత్వంలో విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావన లేదని.. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధుల ఊసే లేకుండా పోయిందని అన్నారు. బీసీలకు కనీసం నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వడం లేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్ అని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలు ఎవరికి కావాలని.. వీటితో బీసీలకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం క్షమించదని.. భవిష్యత్తులో నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ కార్యవర్గానికి సన్మానం







కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నీ ఎన్నుకోబడ్డ నాయకులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ ను జిల్లా జనరల్ సెక్రెటరీ గాజుల రవి,ని జిల్లా కార్యవర్గ సభ్యుడైన రాజ్ మహమ్మద్, ను సారాంపూర్ మండల దళిత సంఘాలు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆది, సారంగాపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న, మాజీ సర్పంచ్ పోతారెడ్డి, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ దేవి శంకర్, వార్డ్ మెంబర్స్ గుంటకు నవీన్ గుజ్జ సాయి, కురుమే మల్లేష్, నిర్మల్ జిల్లా బౌద్ధ ఉపాసకులు మురళి, మండల అంబేద్కర్ సంఘ నాయకులైన పిల్లి నాగయ్య, ముత్యం, లక్ష్మయ్య, ఈశ్వర్, ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు

## నిర్మల్ బుద్ధ విహార్ లో 7 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలు.





నిర్మల్ మార్చ్ 22 (అమృత్ తెలంగాణ) నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 7 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి, జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. ఒక్క ఉ పాసిక సంకీర్తన భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లను స్వీకరించారు. తెల్లని డ్రెస్సులు నీలి కండువాలు ధరించారు. మహానీయుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి రోజు ప్రారంభమైన ఈ దీక్ష లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగనున్నాయి. ఇంకా ఎవరైన దీక్ష స్వీకరించ దలిచిన వారు మధ్యలో ఎప్పుడైన స్వీకరించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్ , అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు

ఈరోల పురుషోత్తం, చించోలి బి గ్రామ అధ్యక్షుడు మట్ట గంగాధర్, మట్ట శృతిలయ, సింగరి జగదీష్ , భగత్ నారాయణ, అరుణ రాణి మునేశ్వర్, దౌడ భాస్కర్ , దౌడ బవ్య అర్చిత, బద్దెన్న , ఆమ్రపాలి, మధుకర్ గైక్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం. రావుల గంగన్న గ్రంథ పఠనం చేశారు . స్వీట్లు, పండ్లు, పులిహోర, పాయసం పంపిణీ చేశారు . వందన సమర్పణతో ముగించారు.

## ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి చర్చ..

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి చర్చ ప్రారంభమైంది. ఎయిర్‌ఫోర్స్ వన్ నుంచి దిగేటప్పుడు ఆయన కాస్త తడబడుతూ అడుగులు వేయడమే అందుకు కారణం. శనివారం ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో ట్రంప్ ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెయిలింగ్ పట్టుకుని విమానం దిగుతూ కన్పించారు. మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా నడుస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కాగా.. దీనికి ముందు రోజు ఓ కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా తాజాగా వైరల్ అవుతుంది.

# కోటి 60 లక్షల రూపాయల తో రాజురా లో చెక్ డ్యాం నిర్మాణం

## భూమి చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్


చెక్ డ్యామ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్,


ఎమ్మెల్యే రామారావు పటేల్ ను సన్మానిస్తున్న గ్రామస్తులు నాయకులు

నిర్మల్ జిల్లా కుభీర్ మార్చ్ 22 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని రాజురా గ్రామంలో కోటి 60 లక్షల రూపాయలు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ చెక్ డాం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్ డ్యామ్ నిర్మాణానికి నిధులు ఇచ్చి టెండర్ల ప్రక్రియ ప్రారంభించినప్పటికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రమంతా చెక్ డ్యామ్ టెండర్లను నిలిపివేయడం జరిగిందని, ఇక్కడి రైతుల సౌకర్యార్థం టెండర్ క్యాన్సిల్ చేయకుండా ఆమోదం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విన్నవించడంతో ప్రభుత్వం అప్రూవల్ ఇచ్చిందన్నారు. ఈ చెక్ డ్యాం నిర్మాణం పూర్తయితే 200 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే ఆస్కారం ఉందన్నారు. సదరు కాంట్రాక్టర్ పనులను నాణ్యత యుతంగా చేయాల్సిందిగా సూచించారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గం లో సాగునీటి రంగం బాగుపడాలన్న ఉద్దేశంతో ఆ రంగానికి ప్రధాన దృష్టి సారించడం జరిగిందన్నారు. త్వరలో పనులు పూర్తిచేసి, రైతాంగానికి సాగునీరు అందేలా చూడాల్సిందిగా సూచించారు.


ఎమ్మెల్యే వెంట మాజీ ఎం. పి పి సీనియర్ నాయకులు బోయిడి విఠల్, పార్డి మోహన్, వద్నం నగేష్ ప్రజా ప్రతినిధులు, కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బిజెపి నాయకులు, అధికారులు ఉన్నారు.

# కుబీర్ లో కంపు కొడుతున్న మురికి కాల్వలు

దోమలు విజృంభిస్తున్నాడంతో వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు..........

మిషన్ భగీరథ నీరు వృధాగా మురికి కాలువలలోకి............

ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సఫా పండరి,......



పింక్ కలర్ సర్కిల్లో మిషన్ భగీరథ నీళ్లు వృధాగా మురికి కాలువలోకి ప్రవహిస్తున్న దృశ్యం



చెత్తా తో పేరుకుపోయిన మురికి కాలువలో మిషన్ భగీరథ మంచినీటి పైపులు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చ్ 22 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని పలు విధులలో మురికి కాలువలు చెత్త చెదరంతో పాటు ప్లాస్టిక్ కవర్లతో, బాటిల్స్తో పేరుకుపోయి,మురికి నీరు ప్రవహించకుండ ఉండిపోవడంతో రాత్రింబగళ్లు దోమలతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు, ఎదుర్కొంటున్నారు అశుభ్రతతో ఒకపక్క మురికి వాసన తో పాటు దోమలు విజృంభిస్తుండడంతో నరకం అనుభవిస్తున్నామని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతున్నామని ,తక్షణమే మురికి కాలువలను శుభ్రపరచగలరని,అదే విధంగా మిషన్ భగీరథ నీరు గ్రామంలోని పలు వీధులలో వృధాగా మురికి కాలువలలో ప్రవహిస్తున్నాయని,వాటిపై సరైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారి ఎంపీడీవో గంగసాగర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సపా పండరి, ఆయన వెంట గ్రామస్తులు షేక్ ఫయాజ్ షేక్ వజిత్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు


ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సఫా పండరి

# మరణ వాంగ్మూలం ఇచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు

## కేంద్ర ప్రభుత్వాలకు రైతులపై ఎందుకు ఇంత చిన్నచూపు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : మరణ వాంగ్మూలంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రైతు తుడం గణపతి హెచ్చరించిన,రైతులను పట్టించుకోలేదని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు.. ఉగాది పండగ రోజే తుడం గణపతి అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం యావత్ రైతాంగాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసిందని .. ఆదివారం మాజీ మంత్రి జోగు రామన్న రూరల్ మండలంలోని అర్లీ బి గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఆయన మృతి పట్ల తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఎల్లవేళలా బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని ధైర్యాన్ని కల్పించారు. గణపతి మరణం రైతన్న తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ తుడం గణపతి తన మరణ వాంగ్మూల వీడియోతో హెచ్చరించినప్పటికీని ఎంపీ ఎమ్మెల్యే పట్టించుకోకుండా రైతాంగని విస్మరించడం తగదన్నారు.. రైతులకు పదేళ్లలో రైతులకు రాని కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండేళ్లకే ఇబ్బందులు రైతులకు అదురైతున్నాయాని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.. అలాగే జైనథ్ లో కొనుగోలు చేసిన వెయ్యి బస్తాలు వాపస్ రావడం రైతులను మరింత కుంగాదిస్తుందని రైతులు ఆవేదన ను వెళ్లగడుతున్నారన్నారు. పత్తిలో కందులలో మైచర్ నిబంధన తొలగించాల బి ఆర్ ఎస్ పపార్టీ పలు సార్లు డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన నిరసన ధర్నా కారేక్రమాలను చేస్తూ వచ్చిన ప్రభుత్వం దున్నపోతు పై వర్షం పడ్డట్టు వ్యవహరిస్తుందన్నారు..రైతులకు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలా ప్రొచ్చాహం లేక రైతులకు ఏ పంట వేయాలో తెలియలేని గందరగోళ పరిస్థితి రైతులకు నేకొందన్నారు.. రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షరతులు విధించి రైతులను తీవ్రంగా నష్టపోయేలాచేస్తుందన్నారు, గత ప్రభుత్వంలో కేసీఆర్



18 కిస్తీల రైతు బందు భరోసా అందిస్తే, కాంగ్రెస్ పార్టీ కేవలం రెండుసార్లు మాత్రమే ఇచ్చి ఎగగొట్టిందన్నారు, అంతేకాకుండా రైతు భరోసా లేదు, రుణమాఫీ లేదు, పండించిన పంటలను కొనే పరిస్థితి లేదు, విత్తనాలు, యూరియా కొరత, ఎరువులు రైతుకు అందని ద్రాక్షలా మారాయి అన్నారు, తుడం గణపతి ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య నేనని జోగు రామన్న హెచ్చరించారు, స్థానిక ఎమ్మెల్యే ఎంపీ తో పాటు ప్రభుత్వానికి మరల వాంగ్మూల వీడియోను పై పట్టింపు లేకుండా పూర్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు.. తుడం గణపతి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించేంతవరకు బి ఆర్ఎస్ పార్టీ వారి కుటుంబం పక్షాన పోరాడుతుందని అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, గంద్రత్ రమేష్,సేవ్వా జగదీష్, దాసరి రమేష్, కొత్తపెల్లి సంతోష్, స్వామి, పోచ్చన్న, బోడ పోచన్న, లచ్చన్న తదితరులు ఉన్నారు,

# మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో వృద్ధి సాధించాలి : మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్ 22 అమృత్ తెలంగాణ మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భైంసా మున్సిపల్ చైర్మన్ తువోల్ల దత్తాత్రి సూచించారు. ఆదివారం భైంసా లోని గణేష్ నగర్ మున్నూరు కాపు సంఘ భవనం లో తాలూకా మున్నూరు కాపు హడ్ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా ప్రజాప్రతినిధులకు సన్మానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.. భైంసా లో తాలూకా స్థాయి మున్నూరు కాపు సంఘ భవనానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారం తో స్థలాన్ని ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.అందరు కలిసి ఉండి తాలూకా సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు హడ్ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అందరు ఒక్కటై సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రాజకియం, విద్య రంగం, వ్యాపారం, వ్యవసాయం అన్ని రంగాల్లో వృద్ధి సాధించి ఆర్థికంగా మరింత ముందుకు సాగాలన్నారు.. కార్యక్రమనికి నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు నియోజకవర్గం లోని ఆయా గ్రామాల నుండి పెద్ద మొత్తం లో తరలి వచ్చారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, మాజీ తాలూకా సంఘం అధ్యక్షులు మెంచు గంగయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జుట్టు అశోక్, డాక్టర్ పోశెట్టి, హడ్ అక్ కమిటీ సభ్యులు ఏనుపోతుల మల్లేష్, పెండపు కాశినాథ్,, కొట్టె హన్మాండ్లు రిటైర్డ్ అధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులను సన్మానించిన దృశ్యం

# జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు

## మొబైల్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం మాత్రమే కాకుండా చట్టపరంగా కూడా శిక్షార్హమని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి చర్యలు ఉంటాయని వాహన దారులను హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా కార్ డ్రైవ్ చేయడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలపై చట్ట పరమైన కేసులు నమోదు చేయబడుతామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని, తమ కుటుంబాల భద్రత కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తెలిపారు.

# కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీకి శాలువాతో ఘన సన్మానం

## ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ ప్రతిష్టను పెంచాలి ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి


నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చ్ 22 లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి, కి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో సెక్రెటరీగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,కు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, కు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రామ్ రెడ్డి, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ తోట గంగాధర్, దేవన్న, భోజన్న మాజీ సర్పంచ్ నరేష్, మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు మరియు తదితరులు ఉన్నారు.

# పరామర్శించిన బలరాం జాదవ్



అమృత్ తెలంగాణ సోనాల మండల్ న్యూస్ సోనాల మండలం కోఠ గ్రామానికి చెందిన డా. శంకర్ కేంద్రే కుమారుడు డా. ఆశిష్ కుమార్ కేంద్రే చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే సాకేరా గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ రాథోడ్ భీంరావ్ మాతృమూర్తి చనిపోయారు అని తెలుసుకొని వారిని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ చేయడం జరిగింది

# BRS పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు..!!



అమృత్ తెలంగాణ తలమడుగు మండల్ న్యూస్ తలమడుగు మండలంలోని ఖజ్జర్ల గ్రామానికి చెందిన మహర్ సంఘ ప్రెసిడెంట్ పాముల రవి ప్రధానకార్యదర్శి పట్ల ప్రకాష్ మరియు సంఘ సభ్యులు పాముల లక్ష మాన్ గంగాధర్ కైలాష్ విట్టల్ శ్రీపత్ తో పాటు 20మంది మహర్ కులస్తులు కాంగ్రెస్ పార్టీ నుండి BRS పార్టీ లో గౌరవ బోథ్ MLA అనిల్ జాదవ్ నివాసంలో MLA పార్టీ కండువా కప్పి పార్టీలో సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమం BRS పార్టీ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ ఉన్నారు..!!

# శుభకార్యల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మావల లోని పద్మనాయక గార్డెన్స్ లో జరిగిన సిరిపురపు భోజరావు మనుమడి నామకరణ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే మాజీ రాథోడ్ బాపురావు తో కలిసి హాజరై బాలుడిని ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .అనంతరం తలమడుగు మండలం బరంపూర్ గ్రామానికి చెందిన కాసుల ప్రతాప్ గారి మనుమరాలి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమము ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో జరగగా

కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట మావల సర్పంచ్, డిసిసి ప్రధాన కార్యదర్శి ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాట నిలబెట్టుకున్న 3వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల నరేష్

## ఇందిరానగర్ వాసుల తాగునీటి కష్టాలకు విముక్తి

## బోరు బావిని ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ లింబాద్రి





మెట్‌పల్లి అమృత్ తెలంగాణ మార్చి 22: పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో దీర్ఘకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఎన్నికల సమయంలో కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక కౌన్సిలర్ బత్తుల నరేష్ స్వయంగా చొరవ తీసుకుని కొత్తగా బోరు బావిని ఏర్పాటు చేయించారు. ఈ బోరు బావిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిలతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన కౌన్సిలర్ నరేష్‌ను అభినందించారు. కాలనీ వాసుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ బోరు బావిని అందుబాటులోకి తెచ్చినట్లు వారు పేర్కొన్నారు. తమ వార్డులో నీటి ఎద్దడిని తీర్చడానికి కౌన్సిలర్ తీసుకున్న నిర్ణయం పట్ల ఇందిరానగర్ మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి హర్షం వ్యక్తం చేశారు. గతంలో నీటి కోసం పడిన ఇబ్బందులు ఇకపై ఉండవని వారు సంతోషం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు మరియు భారీ సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మార్చి 22 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీ పూర్ గ్రామానికి చెందిన చేట్టి వెంకటేష్ s/o శ్రీనివాస్,25 సంవత్సరాలు కురుమ కులానికి చెందిన అనునాతను తేదీ 21 3 2026 రోజున మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో భర్తీ పూర్ గ్రామ శివారులోని గోదావరి నదిలో చేపలు పట్టుట కోసమని ఇంట్లో నుండి వెళ్లి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు అట్టి నీటిలో పడి మధ్యాహ్నం 03:30 గంటల సమయంలో మృతి చెందినట్లుగా తన తల్లి అయిన చేట్టి రాధ w/o శ్రీనివాస్, 45 సంవత్సరాలు,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై .

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సునీత



బొమ్మలరామారం :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధారావత్ సునీత రవీందర్ నాయక్ నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించిన ఆదివారం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెట్ పల్లిలో మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 22: మెట్‌పల్లిలో మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్, డాక్టర్ జెఎన్ వెంకట్, పిల్లల వైద్య నిపుణులు జె. గంగాసాగర్, జిల్లా అధ్యక్షుడు వద్నాల రాజశేఖర్ రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, వార్డుల అభివృద్ధితో పాటు గ్రామాలలోకి కొత్తగా వచ్చే వ్యక్తులపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే యువత గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తగు చర్యలు తీసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎన్. వెంకట్, డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, డాక్టర్ సంధ్యారాణి పటేల్, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, చెదలు సత్యనారాయణ, మార్గం నరేష్, ఒజ్జెల శ్రీనివాస్, పుప్పాల నాగేష్, నోముల రమేష్, ఎశమేని గణేష్, జెట్టి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మండలంలోని కమగిరి గ్రామంలో స్థానిక సర్పంచ్ నిమ్మల సుప్రియ సుధాకర్ రెడ్డి గారితో కలిసి 39 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





భూమి పూజ చేస్తున్న ఆదే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రాథమిక వసతులు అందరికీ చేరేలా కృషి చేస్తామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టు పనులు ప్రారంభించామని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మండల అధ్యక్షుడు కళ్ళెం నారాయణ రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్,ఉప సర్పంచ్ కనక విజయ్ కాంత రామేశ్వర,గ్రామ పటేల్ జుగ్నక్ ప్రవీణ్, నక్కల రమణ రెడ్డి, ఏనుగు విద్యా సాగర్, ఆశన్న, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం, తమీమ్ ఖాన్,రాందాస్,సాగర్ రెడ్డి,సాగర్,పోతారెడ్డి,రాందాస్, తదితరులు ఉన్నారు

# బోథ్ మండల కేంద్రంలో కొత్త ఫైర్ స్టేషన్‌కు ప్రభుత్వ అనుమతి - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ– బోథ్ న్యూస్ బోథ్ ఫైర్ స్టేషన్ మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, మంజూరుకు సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కి,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు గత పది సంవత్సరలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఎన్ని ధర్నాలు చేసిన దున్నపోతు పైన వాన పడ్డట్టు వ్యవహరించింది కానీ మంజూరు చేయలేదు.... అని అన్నారుఈ ఫైర్ స్టేషన్ కోసం మొత్తం 18 మంది సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో స్టేషన్ ఫైర్ ఆఫీసర్, లీడింగ్ ఫైర్‌మన్,డ్రైవర్ ఆపరేటర్, ఫైర్‌మన్, జూనియర్ అసిస్టెంట్ మరియు స్వీపర్ పోస్టులు ఉన్నాయి. ఈ యూనిట్ నిర్వహణ కోసం సంవత్సరానికి సుమారు రూ.110.46 లక్షల వ్యయం కాగా, ప్రారంభ ఏర్పాట్ల కోసం రూ.303.35 లక్షల నిధులు మంజూరు చేశారు



ఆదే గజేందర్

# వడూర్‌లో మెగా మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ– బోథ్ నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో శ్రీ కృష్ణ హాస్పిటల్ ఆదిలాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం 350 మంది రోగులు చికిత్స పొందారు స్థానిక ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌లో వివిధ విభాగాల నిపుణ వైద్యులు సేవలు అందించారు రోగులను పరిశీలించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు అని ఆడే



గజేందర్ గారు తెలిపారు

# వడూర్‌లో మెగా వైద్య శిబిరం ప్రారంభం

## వడూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఘనంగా ప్రారంభించారు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ కీ.శే. ఆడే సాకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ హాస్పిటల్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఖరీదైన వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు ఆరోగ్యం ప్రతి మనిషికి అత్యంత ముఖ్యమని, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.





ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్, బొందిడి సర్పంచ్ రాథోడ్ సునీత మధుకర్, దర్బతండ సర్పంచ్ ఆడే సీతారాం, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి, నాయకులు బుక రాములు,పాల శంకర్,ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,బోల్శెట్టి రాములు,రాం పెద్ద బాపు, ఆసిఫ్,ముక్తియార్,పాల కార్తిక్, ఆడే సతీష్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్,యండి సద్దాం,షకీల్,ఇక్బాల్,అమీర్, గంధం నవీన్,ఇసాక్,ప్రవీణ్,అశోక్, ఉషన్న,రామా కృష్ణ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ..

## వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ గణేష్



రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తున్న నర్సాపూర్ జి ఎస్ ఐ గణేష్,



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 22 అమృత్ తెలంగాణ ఎస్పి డాక్టర్ జానకి షర్మిలా ఆదేశాల మేరకు నర్సాపూర్-జి ఎస్సై గణేష్ తన సిబ్బందితో ఆదివారం సాయంత్రం తిమ్మాపూర్ గ్రామ శివారులో స్పెషల్ డ్రైవ్ / వాహనాల తనిఖి నిర్వహించడం తో హెల్మెట్ దరించని 26 మంది వాహనాల యజమానులకు, త్రిబల్ డ్రైవింగ్ చేస్తూ పట్టు బడిన ఇద్దరు వాహనాల యజమానులకు, సరిఐన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన 05 గురు వ్యక్తులకు ఫైన్ వేయడం జరిగినది మద్యం త్రాగి వాహనాలు నడిపిన 09 మంది వ్యక్తులపై డ్రంకెన్ డ్రైవ్ కేసు లు నమోదు చేయడం జరిగినది. ప్రతి ఒక్కరూ రోడ్డు పై వెళ్ళినపుడు హెల్మెట్ దరించాలని, సరిఐన పత్రాలు కలిగి ఉండాలని మద్యం త్రాగి వాహనాలు నడుపవద్దని ఎస్ఐ వాహనదారులకు పలు సూచనలు చేయడం జరిగింది ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం : పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 22: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గం రైతులకు కూరగాయల చిరు సంచులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అనంతరం సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ కర్మాగారానికి వెళుతున్న రైతుల బస్ ను జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,ఉద్యానవన అధికారి స్వాతి,రైతు నాయకులు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గాడిదగుడ్డు ప్రవచనం.

## దిగజారి మాట్లాడుతున్న ప్రవచన కర్తలు..విద్యార్థులపై విషం చిమ్మడమే వీరి పన

అమృత్ తెలంగాణ మార్చ్ 22 మన దేశంలో తరతరాలుగా సమాజంలో ఉన్నతులమనుకొనేవారు ప్రబోధిస్తున్న, ప్రవచిస్తున్న గొప్ప మాటలు విని తరించి, భరించి తన్మయత్వంలో వాస్తవిక జగత్తునే మర్చిపోయాం. పోతున్నాం కూడా. జగత్తు మిధ్య పలాయనం మిధ్య సిద్ధాంతాల పరంపరలో ఇంతకుమించి ఏముంటుంది! ఇప్పటికయినా ఒంటికి, తలకింటికి అర్థం కావాల్సింది, ధర్మ ప్రబోధాల పేరుతో పండిత ఉద్ధండులు ఒలకబోస్తున్న అజ్ఞానం అవాంచనీయం ఎంతన్నది తెలుసుకోవాల్సి ఉంది. ఇంతకంటే కుసంస్కార ప్రవచనం వేరే ఉంటుందా! ”బడిలో పిల్లోడు చదివితే చదువుతాడు లేకుంటే పోతాడు! వాడికి మధ్యాహ్న భోజనమేమిటి? ఆ భోజనంలో గుడ్డేమిటి! గాడిద గుడ్డు అసహ్యంగా! ఇది మన వేదాధ్యయన ప్రవచనకారుని తలనిండా నింపుకున్న జ్ఞానం.

ఇలాంటివి చెప్పేతరాలుగా సమాజంలోని అధికతర చదువుకు దూరం చేశారు. కడుపునిండా తిండికి దూరం చేశారు. కడుపు నిండా తినగలిగి ఉన్నవారే చదువుకోవడానికి అర్హులని నిర్ణయించుకున్నారు! అంతేకాదు, చదువుకున్నవాడు, తినికూచుని ఇలా మాటలు, బోధలు మాత్రమే చేయాలనీ నియమం చేశారు. ఇది అగ్రవర్ణుల అహంకారపూరిత హూంకారం. ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా సమాన హక్కులు, సమానత్వం అందరికీ ఉండాలనుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది, ఇంకా పేదరికం, ఆకలి, విద్య, అనారోగ్యం వెంటాడుతూనే ఉంది. రెండు పూటలా తినేందుకు బుక్కెడు అన్నం దొరకని అభాగ్యులు ఇప్పటికీ కోకొల్లలు. ఇక పిల్లల్లో పోషకాహారలోపం, రక్తహీనత, వయసుకు తగిన లేకపోవడం, విటమిన్ లోపాలతో, భావిభారతం కొనసాగుతూనే ఉన్నది.

పేదరికంలో ఉన్న ప్రజలు వారి




పిల్లలను బడులకు పంపే పరిస్థితి లేదు. దానికి బదులు పనులకు పెట్టడం గురించి తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితులను గమనించి మన అత్యున్నత న్యాయస్థానం. ప్రతివారికి ఆహారం హక్కుగా ఉండాలని, పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వాలు అమలుపరచాలని ఆదేశించింది. ఇప్పుడు మన ప్రవచనకారుడు, న్యాయస్థాన తీర్పును అపహాస్యం చేయడం మహానేరం కాదా! పేదవాళ్ల ఆకలిని, హేళన చేస్తూ వారి హక్కులపై దాడి చేయటం ఈ గరకపాటి వారితోనే మొదలయింది కాదు, పేదలకు అందజేసే పేద సంక్షేమ పథకాలపై అనేకమంది చదువుతున్న పండితులు, వారు సోమరిపోతులుగా తయారవుతున్నారని మనం చూడటం. బడాబాబులు చేసిన అప్పులను ప్రభుత్వం మాఫీ చేయడాన్ని, కంపెనీలకు సబ్సిడీ ఇవ్వడాన్ని ఎవరు ప్రశ్నించారు.

అసలు పిల్లలకు భోజనం పెట్టడమేమిటి? అని ప్రశ్నించడం, గుడ్డుపెట్టేవాడికి బుద్ధుందా! అని తిట్టడం వెనకాల ఎంత ద్వేషం కడుపులో ఉందో! దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతుల పిల్లలకు అసలు చదువును నిరాకరించాలనే ఆలోచనలే దీనికి కారణం. అన్నీ సంపుష్టిగా ఉన్నవారే అర్హులనే భావన అందులో చదువుతున్నది. దారిద్ర్యం అనుభవించేవారికి కూడా చదువుకునే వసతి కల్పించేందుకు పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతిని అమలు చేస్తున్నారు. అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పరచుకున్న భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కు ఇది. ఆహారం, విద్య పొందటం అనేవి దయాదాక్షిణ్యాలమీద ఇచ్చే భిక్షకాదు, అది హక్కు.

తరతరాలుగా శ్రామికులు సృష్టిస్తున్న సంపదను తమ వెనకాల వేసుకుని, సకల భోగాలు అనుభవిస్తూ బొజ్జలు పెంచిన జ్ఞాన ప్రవచనాలు ఇలానే ఉంటాయి. ఈ జ్ఞాన బోధకులు అసలైన నేరస్తులు, దుర్మార్గులు, అవినీతిపరుల మీద పల్లెత్తుమాట మాట్లాడరు. అన్యాయంగా దేశాలపై దాడులు చేస్తున్న సామ్రాజ్యవాద దేశాలు గూర్చి కానీ, మానవ హననాన్ని గూర్చికానీ, పసిపిల్లలను నిర్దాక్షణ్యంగా చంపేస్తున్న యుద్ధ పిపాసులనూ ఏమీ అనరు. మహిళల వేషధారణల గురించి, కుల వివక్షతతో కూడిన వ్యాఖ్యలు చేయడం తప్ప, అసలు పేదరికానికి, ఆకలికి కారణాల జోలికే వెళ్లరు. వెటకారాలు, మూతివిరుపులు, ముచ్చపలుకులు. ఇవీ ఉన్నత విద్యా పారంగతుల మనుకునే వారి ప్రవచనాంశాలు. వాళ్లకంటే కూడా, అట్లాంటి బోధకులను అనుసరిస్తున్న, వింటున్న అశేష ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది. విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడిన వారు క్షమాపణలు చెప్పాలి



అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ నిజాంబాద్ జిల్లాల ఇంచార్జ్ బ్యూరో కేఎల్ రాములు

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది


గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.




# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com